

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

సోమవారం

09 జూన్ 2025 పేజీలు : 08

## నూరుబాషాల విజయోత్సవ సభ




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** స్థానిక హోటల్ శివమ్ ఇంటర్నేషనల్ టౌన్ హాలులో ఆదివారం జరిగిన నూరుబాషా విద్యార్థిని, విద్యార్థుల ప్రతిభ ప్రోత్సాహక కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా నూరుబాషా సంక్షేమ సంఘం అధ్యక్షులు షేక్ సలీమ్ అధ్యక్షతన ఈ కార్యక్రమం విజయవంతమైంది. సహకరించిన నూరు బాషా పెద్దలకు, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులను ఘనంగా శాలువా, మెమెంటోలతో ప్రముఖ అర్థోపెటిక్ డాక్టర్ షేక్ మస్తాన్ బాషా చేతుల మీదుగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు యాదవ్‌కి జిల్లా కమిటీ సన్మానించింది. అనంతరం షేక్ సలీమ్ మాట్లాడుతూ.. త్వరలో గడప గడప దూదేకుల కార్యక్రమం జూలై నుండి ప్రారంభమవుతుందని, ప్రతి ఒక్క దూదేకుల కుటుంబాలలో ఉన్న సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తామని, అధికారుల సహకారంతో, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లి వారి సమస్యలను పరిష్కరిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

## కొండ్రెడ్డి ఆశీస్సులు తీసుకున్న నిషిత



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఇటీవల విడుదలైన ఏపీఈసెట్-2025లో రాష్ట్రస్థాయిలో 24వ ర్యాంకు సాధించిన రేవూరు నిషిత ఆదివారం నెల్లూరులోని ఆదాల ప్రభాకర్‌రెడ్డి కార్యాలయంలో నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డిని కలసి ఆయన ఆశీస్సులు తీసుకుంది. ఈ సందర్భంగా విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. మరింత పట్టుదలతో చదువుకొని అత్యుత్తమ స్థాయిలో రాణించాలని ఆశీస్సులు అందించి.. అభినందించారు.

- రాజకీయాల్లో ఆనం కుటుంబం స్టైలే వేరు
- నెల్లూరులో అట్టహాసంగా సింహపురి సేవా సమితి ఆధ్వర్యంలో మాజీ మంత్రి స్వర్గీయ ఆనం వెంకటరెడ్డి విగ్రహ పునః ఆవిష్కరణ
- ముఖ్య అతిథులుగా మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి



### పేదల అభ్యున్నతికి పాటుపడిన వ్యక్తి

# ఆనం వెంకటరెడ్డి

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :**


నెల్లూరులో సింహపురి సేవా సమితి ఆధ్వర్యంలో పండుగలా మాజీ మంత్రి కీ.శే. ఆనం వెంకటరెడ్డి విగ్రహ పునః అవిష్కరణ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు విచ్చేశారు. ఈ సందర్భంగా తాత ఆనం వెంకటరెడ్డి జీవిత ప్రస్థానాన్ని మనుమరాలు ఆనం కైవల్యా రెడ్డి వివరించారు. అనంతరం ఆనం వెంకటరెడ్డి విగ్రహ పునః ఆవిష్కరణ పైలాన్‌ను మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఆనం వెంకటరెడ్డి జీవిత సంగ్రహం పుస్తకాన్ని మంత్రి నారాయణ ప్రారంభించారు. తొలి ప్రతిని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి మంత్రి నారాయణ అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ.. మహోన్నత వ్యక్తి ఆనం వెంకటరెడ్డి గురించి ఎంతచెప్పినా తక్కువేనన్నారు. పేదల అభ్యున్నతికి పాటుపడిన గొప్ప మనిషి ఆనం వెంకటరెడ్డి అని కొనియాడారు. జిల్లా కోఆపరేటివ్ బ్యాంకు చైర్మెన్‌గా రాజకీయ ప్రస్థానం ప్రారంభించారని గుర్తు చేసుకున్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ రూపశిల్పి ఆనం వెంకటరెడ్డి జ్ఞప్తికి తెచ్చుకున్నారు. వీఆర్

-మిగతా 3లో



## పేదల ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన బీజేపీ నేతలు


### మౌలిక సదుపాయాల ఓటీఎస్ నిధులు దుర్వినియోగం



వివరాలు 2లో

### వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

## త్వరలో కంటి వైద్య పరీక్షలు



- వెల్లడించిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి
- ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10 మంది దివ్యాంగులకు ట్రై సైకిల్స్ అందజేత

లోపల పేజీలో

### టీచర్ల బదిలీలను ప్రహసనంగా మార్చిన

## కూటమి సర్కార్



- ఆఖరి నిమిషంలో ప్రభుత్వం చేసిన పచ్చిమోసంతో టీచర్లలో ఆందోళన
- రెడ్‌బుక్ మంత్రికి విద్యాశాఖపై కాస్త కూడా శ్రద్ధ లేదు
- మ్యానువల్ అంటూ హామీ ఇచ్చి ఆన్‌లైన్ ప్రక్రియకు ఆదేశం
- ఎస్‌జీటీ బదిలీలకు మ్యానువల్ కౌన్సెలింగ్ నిర్వహించాలి
- పదో తరగతి జవాబుపత్రాలను ఉచితంగా రీవాల్యుయేషన్ చేయాలి
- ఎమ్మెల్సీ పర్వతరెడ్డి డిమాండ్

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

రాష్ట్ర వ్యాప్తంగా టీచర్ల బదిలీల ప్రక్రియను కూటమి సర్కర్ ప్రహసనంగా మార్చేసిందని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మండిపడ్డారు. ఆదివారం జిల్లా నెల్లూరు వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

02

# పేదల ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన బీజేపీ నేతలు

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు సిటీ వెంకటేశ్వరపురం 7వ లేఅవుట్‌లో పేదలందరి ఇళ్లు నిర్మాణాలను ఆదివారం బీజేపీ నేత మిడతల రమేష్ పరిశీలించారు. ఈ ప్రాంతం గృహ నిర్మాణాలకు అనువైంది కాదని, 2022 సంవత్సరంలో జిల్లా కలెక్టర్‌కు బీజేపీ ఫిర్యాదు చేసింది. అప్పటికే అవినీతి రుచి మరిగిన హౌసింగ్ అధికారులు ఫౌండేషన్ నిబంధనలకు విరుద్ధంగా పనులు మొదలుపెట్టారు. ఆ సమయంలో 2023 మార్చి నెలలో ఈ ప్రాంతం పూర్తిగా లూజ్ నేల (ఇటుక బట్టీలు) ఇక్కడ నిబంధనల ప్రకారం ఫైల్ ఫౌండేషన్ పది అడుగుల లోతు, బల్బ్ సిస్టం మెథడ్‌లోనే నిర్మించాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశామన్నారు. హౌసింగ్ రూల్స్‌కు విరుద్ధంగా నాలుగు అడుగుల లోతులో బల్బ్ మెథడ్ లేకుండా నిర్మాణాలు చేశారన్నారు. 500 నిర్మాణాలను పరిశీలిస్తే 300 వరకు ఇళ్లకు పగుళ్లు ఏర్పడ్డాయని, హౌసింగ్ రూల్స్‌కు విరుద్ధంగా చేసిన పనులను బీజేపీ వ్యతిరేకించడంతో హౌసింగ్ అధికారులకు, తమ మధ్య విభేదాలు తీవ్ర స్థాయిలో ఏర్పడ్డాయన్నారు. పాత గృహాల లబ్ధిదారుల నుండి ఓటీఎస్ పేరుతో లక్షల రూపాయలు అధికారులు బలవంతపు వసూళ్లు చేశారన్నారు. ఆ నిధులను మున్సిపల్ పరిధిలోని లేఅవుట్లలో లెవలింగ్ రోడ్లు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని, లక్షల రూపాయలు ఖర్చు చేసినట్లు లెక్కలు చూపుతున్నార న్నారు. వాస్తవానికి లెవలింగు లేదు.. రోడ్లు లేదు.. ఓటీఎస్ నిధులు దుర్వినియోగం అయ్యాయన్నారు. కలెక్టర్ స్థాయి అధికారితో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. నాణ్యతలేని గృహాలకు అధికారులు, కాంట్రాక్టర్లు చట్ట పరిధిలోకి రాకుండా ఉండేందుకు అగ్రిమెంట్ లేకుండా జాగ్రత్త వహించారని, స్టీలు.. సిమెంట్ లబ్ధిదారులకు ఇచ్చినా పనులు ప్రారంభం కాని జాబితా ఉందన్నారు. లబ్ధిదారులను లేబర్ ఏజెన్సీలను సంప్రదిస్తే మాకు

### మౌలిక సదుపాయాల ఓటీఎస్ నిధులు దుర్వినియోగం



మెటీరియల్ ఇవ్వలేదని చెబుతున్నారని, అధికారులే ఫోర్జరీ సంతకాలతో మెటీరియల్ దుర్వినియోగం చేసినట్లు అర్థమవుతుందన్నారు. పేదల ఇళ్లలో కేంద్ర నిధుల దుర్వినియోగంపై అధికారులే సంపూర్ణ బాధ్యత వహించాలన్నారు. లేకుంటే ఉన్నత స్థాయి న్యాయ వ్యవస్థలను ఆశ్రయించి లబ్ధిదారుల ప్రయోజనాలు కాపాడుతామని రమేష్ తెలిపారు. కేంద్ర నిధులు దుర్వినియోగం చేయవద్దని తాము చెబుతుంటే.. తమ పార్టీకి చెందిన వ్యక్తిపై 2 రోజులకు ఒకసారి లబ్ధిదారులను దాడి చేయమని అధికారులు పురమాయించడం హేయమైన చర్యగా భావిస్తున్నామన్నారు. హౌసింగ్ అధికారులు ఎంత దిగజారి ప్రవర్తిస్తే.. తాము అదేస్థాయిలో పోరాట స్థాయిని పెంచేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రసాద్, వెంకటేష్, నల్లగట్ల శ్రీహరి, అల్లూరు నాగేంద్రసింగ్, సృజన, ఆదినారాయణ, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## ఫోనిక్స్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభించిన మంత్రి, ఎంపీ

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు బృందావనంలో ఫోనిక్స్ స్పెషాలిటీ హాస్పిటల్ ను రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆదివారం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ముందుగా హాస్పిటల్‌లో జ్యోతి ప్రజ్వలన చేసి, ప్రత్యేక పూజలు చేశారు. మంత్రి, ఎంపీలకు ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ వైష్ణవి, గోకుల్‌కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ నారాయణ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అందరూ ఆరోగ్యంగా ఉంటే రాష్ట్ర పరిస్థితి బాగుంటుందని ఆకాంక్షించారు. ఈనెల 21న అంతర్జాతీయ యోగా దేని కూడా సీఎం



ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారన్నారు. న్యూరాలజి, పీడియాట్రిక్, న్యూయోనెటాలజిలతో ఆసుపత్రిని ప్రారంభించటం అభినందనీయమన్నారు. గతంలో కంటే ప్రస్తుతం వైద్య సేవలు మెరుగుపడ్డాయని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

### వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# త్వరలో కంటి వైద్య పరీక్షలు

- వెల్లడించిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి
- ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10 మంది దివ్యాంగులకు ట్రై సైకిల్స్ అందజేత



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో త్వరలో జిల్లావ్యాప్తంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించేలా ప్లాన్ చేస్తున్నామని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వెల్లడించారు. ప్రతి గ్రామానికి వైద్యులను పంపి కంటి పరీక్షలు చేయిస్తామన్నారు. అవసరమైన వారికి ఆపరేషన్స్ కూడా చేయించే బాధ్యత తీసుకుంటున్నామని వివరించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం పది మంది దివ్యాంగులకు వీపీఆర్ నివాసంలో ట్రై సైకిల్స్ అందజేశారు. ట్రై సైకిల్స్ అందుకున్న వారిలో అనంతసాగరం, ఉదయగిరి, దుత్తలూరు, వింజమూరు, జలదంకి, నెల్లూరు సిటీ, రూరల్ మండలాలకు చెందిన దివ్యాంగులు ఉన్నారు. ట్రై సైకిల్స్ ద్వారా జిల్లావ్యాప్తంగా దివ్యాంగులను ఆదుకుంటున్నామని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. జిల్లాలో ఎంత మంది దివ్యాంగులు న్నా.. ప్రతి ఒక్కరికి ట్రై సైకిల్ ఇస్తామన్నారు. ఎవరైనా మిస్ అయి ఉంటే తప్పకుండా తమను సంప్రదించాలని తెలిపారు. అలాగే ట్రై సైకిల్స్ తీసుకున్నవారిలో ఎవరికైనా ఇబ్బందులు వస్తే తమ సంప్రదించాలని, మెయిటెనన్స్ కూడా ఫౌండేషన్ తరఫున చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కేతంరెడ్డి వినోద్ రెడ్డి, జనసేన నాయకులు గుడి హరిరెడ్డి, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# టీచర్ల బదిలీలను ప్రహసనంగా మార్చిన కూటమి సర్కార్



*(మొదటి పేజీ తరువాయి)*

బదిలీల్లో మ్యానువల్ ఆప్షన్ అమలు చేస్తామని మాట ఇచ్చిన ప్రభుత్వం.. ఆఖరి నిమిషంలో ఆన్‌లైన్ వెబ్ ఆప్షన్స్‌ను తప్పనిసరి చేయడం ద్వారా మొత్తం ఉపాధ్యాయ లోకంను పచ్చిగా మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి నారా లోకేష్‌కు రెడ్‌బుక్‌పై ఉన్న శ్రద్ధలో కాస్తైనా విద్యాశాఖపై లేకపోవడం వల్లే రాష్ట్రంలో విద్యావ్యవస్థ అధ్వాన్నంగా మారిందని ధ్వజమెత్తారు. తక్షణం ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు మ్యానువల్ విధానంలోనే బదిలీ ప్రక్రియ నిర్వహించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం టీచర్ల బదిలీలకు సంబంధించి షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈరోజు నుంచి 48 గంటల్లో ఆన్‌లైన్ బదిలీలకు దరఖాస్తు చేసుకోవాలంటూ.. ఒక్కో టీచర్ 2500 ఆప్షన్స్ పెట్టుకోవాలని ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ అస్తవ్యస్త నిర్ణయాల వల్ల రాష్ట్రంలో 1.20 లక్షల మంది ఎస్జీటీలకు సంబంధించి అటు హెచ్ఎం పదోన్నతులు లేకుండా చేశారు. మరోవైపు 48 గంటల్లో ఒక్కో టీచర్ 2500 ఆన్‌లైన్ బదిలీ ఆప్షన్స్ పెట్టుకోవాలంటూ ఒత్తిడి చేయడంతో తీవ్ర ఆందోళనలో ఉన్నారు. టీచర్ల బదిలీలకు సంబంధించిన చట్టానికి విరుద్ధంగా రోజుకో రకంగా నిబంధనలను మార్చేస్తున్నారని, కూటమి ప్రభుత్వం టీచర్లకు వెన్నుపోటు పొడిచిందని, 35 వారాల పాటు ప్రతి శుక్రవారం మీటింగ్‌లు పెట్టి మ్యానువల్ కౌన్సిలింగ్ ద్వారానే బదిలీలు చేస్తానని చెప్పి నమ్మించారన్నారు. తరువాత అసెంబ్లీలో మాత్రం మ్యానువల్‌కు బదులు ఆన్‌లైన్ కౌన్సెలింగ్ చేస్తామని చట్టం తీసుకువచ్చారని, దీనిపై టీచర్లు ఆందోళన వ్యక్తం చేయడంతో అధికారులు చట్టంలో ఉన్న దానిని పక్కన పెట్టి మ్యానువల్ బదిలీలనే చేస్తామని హామీ ఇచ్చారు. గత మే నెలలో ఆన్‌లైన్ బదిలీలకు సంబంధించిన ఏర్పాట్లు చేస్తుండటంతో డీఈఓ కార్యాలయాల ముందు మే 25న ఉపాధ్యాయ సంఘాలు ఆందోళనలు నిర్వహించాలని పిలుపునిచ్చాయి. దీంతో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ టీచర్ యూనియన్లతో ఒక మీటింగ్ పెట్టి చట్టప్రకారం ఆన్‌లైన్ బదిలీలు ఉన్నా కూడా, దానిని పక్కకు పెట్టి మ్యానువల్ బదిలీలే చేస్తామని హామీ ఇవ్వడంతో టీచర్ యూనియన్లు ఆందోళనను విరమించుకున్నారు. అదే క్రమంలో ప్రభుత్వం మే 25న బదిలీలకు సంబంధించి జారీ చేసిన జీఓ 22లో ఖచ్చితంగా ఆన్‌లైన్ బదిలీలే చేస్తామని స్పష్టం చేసిందన్నారు. ఇంతకంటే మోసం ఎక్కడైనా ఉంటుందా.. అని ప్రశ్నించారు. దీనిపై టీచర్ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేయడంతో, పొరపాటుగా ఆ జీఓ జారీ చేశామని, మ్యానువల్ బదిలీలే చేస్తామంటూ టీచర్ సంఘాలకు అధికారులు హామీ ఇచ్చారు. ఇప్పుడు హఠాత్తుగా బదిలీలపై తాజా ఉత్తర్వులు జారీ చేశారు. ఇలా పదే పదే టీచర్లను నమ్మించి, నిలువుగా దగా చేస్తూనే ఉన్నారన్నారు. గత ప్రభుత్వం జారీ చేసిన 117 జీఓను రద్దు చేసి, కూటమి ప్రభుత్వం తొమ్మిది రకాల స్కూల్స్‌ను తీసుకువచ్చిందన్నారు. బదిలీల కోసం వెబ్ ఆప్షన్స్‌లో ఫౌండేషన్, బేసిక్, మోడల్ ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ అనే నాలుగు ఆప్షన్స్ కనిపించాల్సి ఉంది.. కానీ కేవలం ఎంపీపీ, యూపీ స్కూల్స్ అని మాత్రమే పెట్టారన్నారు. దీంతో టీచర్లలో గందరగోళ పరిస్థితి ఏర్పడిందన్నారు. తాము ఆప్షన్ ఇచ్చే స్కూల్ ఏ కేటగిరీలోకి మార్పు చెందిందో తెలియక ఇబ్బంది పడుతున్నారన్నారు. రేపు సాయంత్రంతో వెబ్ ఆప్షన్స్ గడువు ముగుస్తోందని, 9 రకాల స్కూల్స్‌గా మార్చిన నేపథ్యంలో కొన్ని మండలాల్లో బేసిక్ ప్రైమరీ స్కూల్స్ ఎక్కువగా పెడితే, మరికొన్ని మండలాల్లో ఫౌండేషన్ స్కూల్స్‌ను ఎక్కువగా పెట్టారన్నారు. ఎక్కడా హేతుబద్ధత అనేది లేకుండా చేశారన్నారు. తెలుగుదేశం నాయకులు చెప్పినట్లుగా స్కూల్స్ కేటగిరిని మార్చారన్నారు. ఆర్జేడీ, డీఈఓ, ఎంఈఓలతో సంబంధం లేకుండా, నిబంధనలకు అనుగుణంగా ఏ స్కూల్.. ఏ కేటగిరిలో ఉండాలని నిర్ణయించకుండా, టీడీపీ నాయకులు సూచించినట్లుగా స్కూల్స్‌ను మార్చేశారన్నారు. టీచర్లు ఎన్ని సంవత్సరాలు, ఎంత దూరంలో పని చేశారనే దానిపై పాయింట్స్ ఇస్తారన్నారు. దాని ప్రకారమే బదిలీల్లో ప్రాధాన్యత ఉంటుందని, కానీ ప్రస్తుతం జరుగుతున్న బదిలీల్లో ఈ పాయింట్స్ కేటాయింపుల్లో అవకతవకలకు పాల్పడుతున్నారన్నారు. రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని చూపి టీచర్లను భయపెట్టాలని అనుకుంటున్నారని, రాజకీయ ఒత్తిళ్లతో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే, రాబోయే రోజుల్లో ఇబ్బంది పడతారన్నారు. 8 అకడమిక్ ఇయర్స్ పూర్తయితే బదిలీ చేస్తామనే నిబంధనలుంటే, 8 క్యాలెండర్ ఇయర్స్ పూర్తి కాలేదంటూ సాకులు చూపి పాయింట్స్ ఇవ్వడం లేదన్నారు. అలాగే దాదాపు 4 వేల మంది స్కూల్ అసిస్టెంట్లు సర్‌ప్లస్‌గా మారిపోయారని, వారిని నిబంధనలకు విరుద్ధంగా ప్రైమరీ స్కూల్‌కు కేటాయిస్తున్నారన్నారు. 20 ఏళ్ల సర్వీస్ ఉన్న స్కూల్ అసిస్టెంట్‌ను కూడా పీఎస్ హెచ్ఎంగా మోడల్ స్కూల్స్‌కు పంపడం దారుణమన్నారు. దీనివల్ల ఎస్‌జీటీలకు పీఎస్ హెచ్ఎం పదోన్నతి రాకుండా పోయిందన్నారు.

మంత్రి నారా లోకేష్ అసమర్థత కారణంగా, పదో తరగతి జవాబు పత్రాల మూల్యాంకనంలో చూపిన నిర్లక్ష్యంతో విద్యాశాఖ పరువు పోయిందన్నారు. పదో తరగతి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు తొలి మెట్టు అని, అటువంటి పరీక్షల్లో ఎలాంటి అవకతవకలు జరిగాయో అందరికీ తెలుసన్నారు. నెల్లూరుకు చెందిన విద్యార్థిని సాయి కుందనకి అన్ని సబ్జెక్ట్‌ల్లో 90కి పైగా మార్కులు వస్తే, హిందీ సబ్జెక్ట్‌లో 34 మార్కులు వచ్చాయి, బాలికను ఫెయిల్ చేశారు. ఆమె రీవాల్యుయేషన్ పెట్టుకుంటే 90 మార్కులు వచ్చాయన్నారు. నెల రోజుల పాటు ఆ విద్యార్థి ఎంత వేదన చెంది ఉంటారో అర్థం చేసుకోవాలన్నారు. బొర్రా శీతింద్రారెడ్డికి గణితంలో 32 మార్కులు వేశారు. అన్నింటిలో మంచి మార్కులు వచ్చిన ఈ విద్యార్థి తిరిగి రీ వాల్యుయేషన్ కోసం దరఖాస్తు చేసుకుంటే 72 మార్కులు వేశారని, దీనిపైన మళ్ళీ రీకౌంటింగ్ చేయించుకుంటే 78 మార్కులు వచ్చాయన్నారు. ప్రొద్దుటూరుకు చెందిన గంగరెడ్డి మోక్షితను సోషల్‌లో 21 మార్కులతో ఫెయిల్ చేశారని, రీవాల్యుయేషన్‌లో 84 మార్కులు వచ్చాయని.. ఇలా అనేక మంది విద్యార్థుల జవాబుపత్రాలను తీసుకువస్తే, ఎంత దారుణంగా వాల్యుయేషన్ చేశారో అర్థమవుతుందని తెలిపారు. ఒక సబ్జెక్ట్‌ను దిద్దడానికి పది రోజులు సమయం ఇచ్చే పరిస్థితి ఉంటే, ఆరు రోజుల్లో పూర్తి చేయాలని ఒత్తిడి చేశారని పేర్కొన్నారు.

# గ్రంధాలయాలు బహుళప్రయోజనకర బాంఢాగారాలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** గ్రంధాలయాలు అన్నివర్గాలకు బహుళ ప్రయోజనం కల్గించే బాంఢాగారాలని ఆత్మకూరులోని మేధా ఆంగ్ర మాధ్యమున్నత పాఠశాల కరస్పాండెంట్ టి.సి.వి.సుబ్బయ్య పేర్కొన్నారు. స్థానిక శాఖా గ్రంధాలయంలో లైబ్రేరియన్ ఓంకారం శ్రీనివాసరాజు వేసవిలో నిర్వహించిన విజ్ఞానశిబిరం ముగింపు కార్యక్రమం ఆదివారం నిర్వహించగా సుబ్బయ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ప్రతిఏటా వేసవిసెలవుల్లో విద్యార్థులు ఎక్కడా ఎండల్లో తిరగకుండేలా శ్రీనివాసరాజు ప్రత్యేక శ్రద్ధతో వేసవి విజ్ఞానశిబిరం నిర్వహించి వారికి పుస్తకపఠనం, కథలు చెప్పడం, పాటలుపాడించడం, వివిద రకాల పోటీలు నిర్వహించడం అభినందనీయమని సుబ్బయ్య కొనియాడారు. గ్రంధాలయాల్లో అన్ని వర్గాలకు అవసరమైన కథలు, రామాయణ,భారత,భాగవతాది గ్రంధాలు, పాఠ్యాంశాలు, పోటీపరిక్షలకు అవసరమైన పుస్తకాలు, దినపత్రికలు ఉంటాయని, అక్కడ పుస్కపఠనంతోపాటు పుస్తకాలను ఇళ్ళకు కూడా తీసుకెళ్ళి చదువుకునే అవకాశం ఉందని, ఈపుస్తకాల ద్వారా తగిన విజ్ఞనం, చరిత్రలు తెలుసుకునే అవకాశం, తదితర ప్రయోజనాలున్నాయని, అందరూ గ్రంధాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సుబ్బయ్య కోరారు. వేసవివిజ్ఞానశిబిరం సందర్భంగా విద్యార్థులకు స్టోరీటెల్లింగ్, పేపర్‌క్రాఫ్ట్, డ్రాయింగ్ తదితర పరిక్షలు నిర్వహించగా విజేతలుగా నిలిచిన వారికి



అతిధులు టి.సి.వి.సుబ్బయ్య, రిటైర్డ్ లైబ్రేరియన్ ఏ.గోవిందరెడ్డిల చేతులమీదుగా శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో బహుమతీప్రధానం గావించారు. వేసవివిజ్ఞానశిబిరం నిర్వహణకు సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు శ్రీనివాసరాజు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రతిఏటా విద్యార్థులకు వేసవిలో తమవంతుగా విజ్ఞానం అందించేలా అందరి సహకారంతో ఈ శిబిరం నిర్వహిస్తున్నమని, భవిష్యత్తులో కొనసాగిస్తామని శ్రీనివాసరాజు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రంధాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుడికి వీల్‌ఛైర్ బహుకరణ : కంచి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో అంగ వైకల్యంతో ఇబ్బంది పడుతున్న మణికంఠ అనే బాలుడికి వీల్‌ఛైర్‌ను నిత్యాన్నదాత, శ్రీసాంబశివ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి ఆదివారం అంద జేశారు. నిత్యాన్నదాతగా, అనేక సామాజిక సేవాకార్యక్రమాల ప్రదాతగా ఉన్న పరమేశ్వరరెడ్డి ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో రెండేళ్ళ క్రితం నిత్యాన్నదానాన్ని ప్రారంభించి అందుకుగాను దాదాపు 65లక్షల రూపాయలతో అధునాతన భవనాన్ని కూడా నిర్మించి రోజుకు ఆరేడు వందలమందికి అన్నదానం అన్ని రకాల కూరలతో అత్యంత రుచికరంగా అందిస్తున్నారు. దాంతో పాటు ఆత్మకూరు పట్టణవాసుల ప్రయోజనార్ధం ఒక శవయాత్రారధాన్ని తమ ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేశారు. ఐదు శవశీతలపేటికలను కూడా తమ ట్రస్ట్ ద్వారా సమకూర్చారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ఎవరు మృతిచెందినా ఆ కుటుంబానికి మట్టిఖర్చులకోసం తమవంతుగా ట్రస్ట్ ద్వారా 10వేల వంతున ఆర్థిక సాయమందిస్తున్నారు. టెన్త్‌లో ప్రతిభచూపి అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు 20వేలు, 15వేలు, 10వేల వంతున ప్రోత్సాహక నగదుపారితోషికాలను అందజేస్తున్నారు. ఉత్తమ ఉపాధ్యాయులను గౌరవిస్తూ వారిని సన్మానిస్తున్నారు. ఆయన ఇటీవల మృతులకుటుంబాలకు 10వేల వంతున ఆర్థికసాయమందిస్తూ 17వ వార్డులో పర్యటిస్తు న్న సమయంలో అక్కడ మణికంఠ అనే 12 ఏళ్ళ బాలుడు అంగ వైకల్యంతో కుర్చీకే పరిమితమై కన్పించాడు. ఆ బాలుడి4 తలిదండ్రులు కూలీపనుల ద్వారా జీవనం సాగిస్తుంటారని, వీల్‌ఛైర్ సమకూర్చుకునే స్థోమత లేదని అక్కడివారు వివరించగా కంచి స్పందించారు. అనేక వర్గాలకు సాయమందించే దాన,సేవాగుణం కలిగిన పరమేశ్వరరెడ్డి ఆ బాలుడికి తమ ట్రస్ట్ ద్వారా వీల్‌ఛైర్‌ను సమకూరుస్తానని హామీ ఇచ్చారు. ఆమేరకు ఆదివారం వీల్‌ఛైర్‌ను ఆ బాలుడికి అందజేశారు. సేవేపరమధర్మం అనే సూత్రాన్ని పరమేశ్వరరెడ్డి ఆచరించి చూపారు. ఇతరుల జీవితాల్లో వెలుగునింపే వాడే నిజమైన మనిషి అనే మాటలకు నిలువెత్తు సాక్ష్యంగా కంచిని అక్కడివారు అభివర్ణించారు. ఆయన దయార్ధ్ర హృదయానికి అందరూ శతకోటి వందనాలు తెలుపుతున్నారు. ఇన్ని రకాలుగా సామాజిక సేవలందిస్తున్న కంచి సేవలను సర్వత్రా కొనియాడుతూ ఆయనకు దైవబలం పెరగాలని, ఇంకా ఎన్నోరకాల సేవలు అందించాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు. సాయమందుకున్న మణికంఠ తల్లిదండ్రులు పరమేశ్వరరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు మల్లవరపు జయేంద్రప్రసాద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పేదల అభ్యున్నతికి పాటుపడిన వ్యక్తి ఆనం వెంకటరెడ్డి

*(మొదటి పేజీ తరువాయి)*

కళాశాల అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి ఆనం వెంకటరెడ్డి కుటుంబం అన్నారు. ఇరిగేషన్ మంత్రిగా నీటి ప్రాజెక్టులు తెచ్చి జిల్లా రైతులకు ఎనలేని మేలు చేశారని తెలిపారు. ఆనం కుటుంబం నైతిక విలువలతో కూడిన రాజకీయాలు చేస్తుందన్నారు. అయితే ఇప్పుడు కొంతమంది తొడలు చరుస్తూ విలువలు లేని రాజకీయాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. హరనాధపురంలో ఆనం కుటుంబం ఏర్పాటు చేసిన స్కూల్‌లో తాను మొదట చదివానన్నారు. ఆ తర్వాత ఆనం కుటుంబ ఆధ్వర్యంలోని వీఆర్సీ హైస్కూల్లో చదివానని తెలిపారు. తనకు మొదటి ఉద్యోగం వీఆర్సీలో ఇచ్చింది ఆనం భక్తవత్సలరెడ్డి అని గుర్తుకు తెచ్చుకున్నారు. ఆనం కుటుంబంతో తనకు ఎనలేని అనుబంధం ఉందని తెలిపారు.

▶▶ అనంతరం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆనం వెంకటరెడ్డి విగ్రహ పునః ఆవిష్కరణ చేసే భాగ్యం కలగటం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. మా కుటుంబానికి ఆనం వెంకన్నబాబుతో సత్సంబంధాలు ఉన్నాయని గుర్తు చేశారు. వీఆర్సీ హైస్కూల్‌ని స్థాపించి ప్రారంభించిన ఘనత ఆనం వెంకట రెడ్డికే దక్కుతుందన్నారు. జై ఆంధ్ర మూమెంట్లో సమైక్యాంధ్ర స్టాండ్ తీసుకొన్న ధీశాలి అని కొనియాడారు. ఆనం వెంకటరెడ్డి చరిత్ర చాలా ఉందన్నారు.

▶▶ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. నెల్లూరు జిల్లా రాజకీయ ముఖచిత్రంలో ఆనం వెంకటరెడ్డిది చెరపలేని ముద్ర అన్నారు. మహామహులతో కలిసి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న గొప్ప వ్యక్తి అని వ్యాఖ్యానించారు. ఏసీ సుబ్బారెడ్డి తమ్ముడిగా కాక శిష్యుడిగా పని చేశారని తెలిపారు. రైతు కుటుంబం నుంచి వచ్చి రాజకీయాల్లో ఎదిగిన కుటుంబం తమదన్నారు. ఏసీ సుబ్బారెడ్డి హయాంలోనే రోడ్ల సౌకర్యం వచ్చిందని గుర్తు చేశారు. అన్ని పార్టీల నేతలతో సఖ్యత కలిగిన ఏకైక వ్యక్తి ఆనం వెంకట రెడ్డి అని కొనియాడారు. అందువల్లే తమకు కూడా అంతటి సఖ్యత ఉందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఆనం వెంకటరెడ్డిది ప్రత్యేక శైలి అని అభినందించారు. సమస్యల పరిష్కారం కోసం కందుకూరు ప్రాంతం నుంచి కూడా ఎడ్లబండ్లపై వచ్చేవాళ్ళమని గుర్తు చేశారు. నాలుగు తరాలుగా రాజకీయాల్లో కొనసాగుతున్నామన్నారు. మా పెదనాన్న ఏసీ సుబ్బారెడ్డి, తండ్రి వెంకటరెడ్డిల అడుగుజాడల్లో ప్రస్తుతం తాము రాజకీయాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రజాసేవే ఆనం కుటుంబం లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, వెంకట కృష్ణారెడ్డి, కాకర్ల సురేష్, ఇంటూరి నాగేశ్వరరావు, పాశం సునీల్ కుమార్, జడ్పీ ఛైర్మన్ ఆనం అరుణమ్మ, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఏపీఎస్ ఆర్టీసీ రీజనల్ ఛైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, ఎన్డీసీసీబీ ఛైర్మన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి, టిడ్కో ఛైర్మన్ అజయ్ కుమార్, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభి రామిరెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ నేతలు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, బీజేపీ నేత దువ్వూరు రాధాకృష్ణా రెడ్డి, కర్నాటి ఆంజనేయరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డి, కమ్యూనిస్టు పార్టీ నేత మాదాల వెంకటేశ్వర్లు, మాజి ఎమ్మెల్సీ మాదాసు గంగాధర్, ఆనం సోదరులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఇంటివద్ద రేషన్ సరుకుల పంపిణీ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి పిలుపుతో ఆత్మకూరులోని 20వ వార్డులో ఆదివారం ఇంటింటా రేషన్ సరుకులు పంపిణీ చేశారు. వృద్ధులు, వికలాంగులకు రేషన్ షాప్‌కు వెళ్లలేనటువంటి వారికి 20వ వార్డులో తమ ఇళ్ళవద్దనే రేషన్ బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సూర భాస్కర్‌రెడ్డి పర్యవేక్షణలో వార్డు కార్యవర్గం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నాగులూరి చిన్నబయ్య, అధ్యక్షులు జి.శీనయ్య, కార్యవర్గం ప్రసాద్, పెదబాబు, పెంచలయ్య, కీర్తి తదితరులు పాల్గొన్నారు. ప్రజలు ముఖ్యమంత్రికి, మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డికి తమ ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా పోలేరమ్మ తల్లిపాల పొంగళ్ళు




**కలిగిరి / వింజమూరు, మేజర్‌న్యూస్ :** కలిగిరి మండలం బట్టువారిపాలెం గ్రామంలో ఆదివారం గ్రామ దేవత పోలేరమ్మ తల్లి పాలపొంగలను ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే శ్రీ కోదండరామ స్వామి ఆలయం వద్ద ఉన్న సీతాలమ్మకు పొంగళ్ళు చెల్లించారు. మధ్యాహ్నం భక్తులు అమ్మవారి పొంగళ్ల సామాగ్రిని సిద్ధం చేసుకుని ఆలయం వద్దకు తప్పెట్ల మోతల మధ్య బయలుదేరారు. బాణాసంచా పేలుళ్లతో ఆలయాన్ని చేరుకున్న మహిళలు అమ్మవారికి పొంగలిని చెల్లించేందుకు సిద్ధం చేసుకున్నారు. ఆలయంలోని అమ్మవారిని అలాగే పోతురాజును భక్తులు తెచ్చిన వస్త్రాలను ధరింపజేసి భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. మహిళలు పొంగలిని సిద్ధం చేసి ఆ పొంగలిని అమ్మవారికి సమర్పించారు. అమ్మవారికి కొబ్బరికాయ సమర్పించి కర్పూర హారతులు నుంచి తీర్థ ప్రసాదాలు స్వీకరించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి అనుగ్రహం భక్తులపైన ఈ గ్రామ శివారు ప్రాంతాలపైన చల్లగా ఉండాలని భక్తులు కోరుకున్నారు.

# ఉచిత యోగ శిక్షణ



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మూలపేటలోని శ్రీకృష్ణ ధర్మరాజు స్వామి వారి దేవస్థానం నందు నెల్లూరు జిల్లా అగ్నికుల క్షత్రియుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం ఉచిత యోగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రముఖ యోగా శిక్షకులు కంచి భార్గవ కృష్ణ యోగాసనాలు, వ్యాయామం, ప్రాణాయామం మొదలైనవి నేర్పించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో విద్యార్థులు, మహిళలు ఇంకా స్థానికులు పాల్గొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని యోగాంధ్ర కార్యక్రమములో భాగంగా ఈనెల 21వ తేదీ వరకు స్థానిక మూలాపేటలోని శ్రీకృష్ణ ధర్మరాజు స్వామి వారి దేవస్థాన ప్రాంగణంలో సాయంత్రం 5 గంటల నుంచి 6:30 గంటల వరకు క్షణ కార్యక్రమంలో నిర్వహించినున్నట్లు అగ్నికుల క్షత్రియ సంఘం ప్రధాన కార్యదర్శి తిరువత్తూరు శివశంకర్ తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్టాపన



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు పంచాయతీ పరిధిలోని జీబీకే ఆర్ఎస్‌టి కాలనీ యందు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తన ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు ఈ ఆలయాన్ని నూతనంగా నిర్మించారు. మాజీ సొసైటీ చైర్మన్ జూపల్లి రాజారావు పర్యవేక్షణలో ఈ ఆలయం నిర్మాణం అయింది. నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మూడు రోజులుగా జరిగిన ఈ కార్యక్రమంలో మూడవరోజు ఉద యాన్నే యంత్ర ప్రతిష్ట రత్నాన్యాసం లోహా న్యాసం గర్త పూజ విగ్రహ ప్రతిష్ట శిఖర ప్రతిష్ట మహాకుంభాభిషేకం శాంతి కళ్యాణం పూర్ణా హుతి కార్యక్రమాలను జరిపించారు. విగ్రహ ప్రతిష్టాపనకు ముందుగా స్వామివార్లను జలా చివాసం క్షీరాభివాసం పుష్పాధీ వాసం గణపతి శాంతి తదితర హెూమాలు జరిపించారు. విగ్రహ ప్రతిష్టాపనకు ప్రధానార్చకులు గంగాధర స్వామి, సురేష్‌స్వామి, తేజస్వామి, శివరామకృష్ణ, సునీల్, జనార్ధన స్వామి, ఫణి స్వామీల ఆధ్వర్యంలో వేదమంత్ర ఉచ్చారణతో భక్తుల జై శ్రీరామ నినాదంతో స్వామి వారి యొక్క ప్రతిష్ట కార్యక్రమం జరిపించారు. ఈ కార్యక్రమాలను మాజీ సొసైటీ చైర్మన్ జూపల్లి రాజారావు ఆధ్వ ర్యంలో ఎలాంటి లోపాలు లేకుండా అవాంఛ నీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శాంతి యుతంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించేలా కృషి చేశారు. కాలనీ భక్తులు స్వామి వారిపై అత్యంత భక్తి విశ్వాసంతో కార్యక్రమాలలో పాల్గొన్నారు. స్వామివారికి ప్రతిష్ట అనంతరం సీతారాముల శాంతి కళ్యాణం జరిపించారు. ఈ కళ్యాణం సంస్థ లోక కళ్యాణం కోసమే జరుపబడిందని వేదపండితుల మాట కళ్యాణం జరిపించి నట్లయితే ఆ గ్రామమే కాకుండా పరిసర గ్రామాల వాసులు కూడా శాంతి సౌభాగ్యాలతో వెలసిల్లుతారని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

# నాగరాజుపాడు విగ్రహ ప్రతిష్టలో ఎంపీ వేమిరెడ్డి





**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని మర్రిపాడు మండలం చిన్నమాచనూరు పంచాయతీ నాగరాజుపాడు గ్రామంలో ఆదివారం జరిగిన సీతారాముల విగ్రహ ప్రతిష్టలో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలోని విగ్రహాలను చూసిన అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. అదే తరుణంలో ఆంజనేయ స్వామి ఆలయంలో కూడా పూజలు చేయడం జరిగింది. ఈ రెండు దేవాలయాలను గ్రామంలో నూతనంగా నిర్మించి విగ్రహ ప్రతిష్టలను ఏర్పాటు చేసిన తరుణంలో ఆయన గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులతో కాసేపు మాట్లాడారు. ఈ శుభతరుణం చాలా ఆనందాన్ని కలిగించిందన్నారు. గ్రామస్తులంతా ఎంతో భక్తి శ్రద్ధలతో ఆలయాలను నిర్మించడం సంతోషక రమని అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఆయన ఈ దేవాల యాలకు సంబంధించి తనవంతు సహాయం చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఎంపీ బాధ్యతలు చేపట్టిన తర్వాత గ్రామాన్ని సందర్శించడంతో గ్రామస్తులందరూ తమ అభిమానాన్ని చాటుకుంటూ పూలబాటలో నడిపించారు. దీంతో పాటుగా శాలువాలతో సత్కరించి వేద పండితులచే ఆయనకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తప్పకుండా ఈ సమస్యలను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి మరియు ఆత్మకూరు శాసనసభ్యులు ఆనం రామనారాయణ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. మంత్రి ఆనం అభివృద్ధిని సాధించడంలో పట్టు సాధించారని, అందువలన ఆయనకు ఎంతగానో అవగాహన కలిగి ఉందని, వారి ద్వారా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. గత మూడు రోజుల నుంచి ఉత్సవాలను నిర్వహిస్తూ గ్రామంలో చివరి రోజున ఈ విగ్రహ ప్రతిష్టను ఏర్పాటు చేయడం జరిగింది. అంతేకాకుండా మూడు రోజులుగా గ్రామంలో అన్న దాన కార్యక్రమంతోపాటు పండరి భజనలతో గ్రామమంతా కుటుంబ సభ్యు లు బంధుమిత్రులతో కలకలలాడింది. ఉత్సవాల్లో భాగంగా ఎడ్ల పందాలు కూడా నిర్వహించడంతో వాటిని చూసేందుకు సమీప గ్రామాల్లోని ప్రజలు కూడా తిలకించేందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెటింగ్ యాడ్ కమిటీ చైర్మన్ ఆరికట్ల జనార్ధన్ నాయుడు, మండల టిడిపి కన్వీనర్ దేవరాల గంగాధర్, మాజీ మండల కన్వీనర్, సీనియర్ నాయకులు శాఖమూరి నారాయణ, భీమవరం సొసైటీ మాజీ అధ్యక్షులు ఎర్రమల చిన్నారెడ్డి, గ్రామస్తులు జయచంద్ర, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

**కావలి, మేజర్‌న్యూస్ :** లలితమ్మ- భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని తిరుపతి శ్రీ వెంకటేశ్వర అరవిందనేత్రాలయం వారి సహకారంతో కావలి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆవరణంలో ఏర్పాటు చేశారు. గౌరీ శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కంటి ఆరోగ్య సమస్యలకు సీనియర్ వైద్యనిపులైన అనుభవం గల డాక్టర్. మహాలక్ష్మి ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 190 మందికి పరీక్షలు నిర్వహించి 70 మందికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 55 మంది రోగులకు ఉచిత కంటి అద్దాలు 45 మందికి ఉచితంగా ఆపరేషన్లు చేయనున్నట్లు తెలిపారు. సమస్యలతో బాధపడేవారు. ఈ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ గల్లా కృష్ణ,అరవింద



నేత్ర సిబ్బంది వాసుదేవరెడ్డి రెడ్‌క్రాస్ ప్రతినిధులు రవి ప్రకాష్ హరినారపరెడ్డి, అరికట్ల మధుసూదన్ రావు, నరసింహ తదితరులు పాల్గొన్నారు. ఆపరేషన్లకు అవసరమైన వాడిని ప్రత్యేక బస్సులు తిరుపతికి తీసుకెళ్లడం జరిగింది.

## డీసీసీబీ చైర్మన్‌ను కలిసిన ఏఎస్‌పేట టీడీపీ నేతలు



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఎన్‌డీసీసీబీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మెట్టుకూరు ధనంజయరెడ్డిని ఏఎస్ పేట మండల తెలుగుదేశం పార్టీ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎన్‌డీసీసీబీ బ్యాంక్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మెట్టుకూరు ధనంజయ రెడ్డికి శాలువాలు కప్పి బొకేలు అందజేసి శు భాకాంక్షలు తెలియజేశారు. రైతు శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తున్న వ్యక్తి మెట్టుకూరు ధనుంజయరెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ పేట మండల టిడిపి కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు, ఉపాధ్యక్షులు పులిమి సుధాకర్ రెడ్డి, మండల నాయకులు దేవరాల హజరత్తయ్యా, సూరం నవీన్, జమాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనం



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** కోవూరు నియోజకవర్గ ఇందుకూరుపేట మండలం గుణపాటి రుక్మియమ్మ, సుబ్బరామిరెడ్డి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నందు 2009-2010 సంవత్సరం పదవ తరగతి పూర్వవిద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈపాఠశాలలో విద్యను అభ్యసించిన కొత్తూరు, పాములవారిపాలెం, సి.వి కండ్రిగ విద్యార్థిని విద్యార్థులు ఒకరికి ఒకరు ఆత్మీయంగా కలుసుకుని, పలకరించుకొని చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. ఆత్మీయతకు అనురాగాలకు ప్రత్యేకగా పెట్టింది పేరుగా ఈ యొక్క సమ్మేళన కార్యక్రమాన్ని పూర్వ విద్యార్థులు ఆనందంగా నిర్వహించుకున్నారు. అలాగే తమకు విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధికి ఎప్పుడైనా తోడ్పడుతామని తెలియజేశారు.

## వృద్ధులు, వికలాంగులకు రేషన్ సరుకులు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** వల్లూరు గ్రామ పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు, తిరుపతి పార్లమెంటు తెలుగు యువత ఉపాధ్యక్షులు తుమ్మల శ్రీనాథ్ ఆధ్వర్యంలో ఆదివారం పంచాయతీ పరిధిలో రేషన్ షాప్ ద్వారా 65 సంవత్సరాల పైబడిన వృద్ధులు, అదేవిధంగా వికలాంగులకు రేషన్ సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని ఆయన చేపట్టారు. సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో ఈ కార్యక్రమం చేశామని తెలుగు యువత ఉపాధ్యక్షుడు పేర్కొన్నారు. అనంతరం ఆయన **మేజర్‌న్యూస్** తో మాట్లాడారు. రేషన్ షాపుల నుండి ప్రజా పంపిణీ వ్యవస్థ నిర్వహించడం పట్ల ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలుగు యువత ఉపాధ్యక్షుడు పేర్కొన్నారు. ప్రతి నెల 15వ తేదీ వరకు రేషన్ సరుకులు అందుబాటులో ఉంటాయని ఆయన అన్నారు. ప్రజలు రేషన్ డీలర్లకు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## అంకమ్మకు పొంగల్లు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి మండలం గంగులవారి చెరువు పల్లె గ్రామంలో ఆదివారం అంకాలమ్మ దేవతకు ఘనంగా పొంగళ్లను సమర్పించారు. వర్షాలు బాగా కురవాలని, తమ గ్రామంతోపాటు సమాజంలో అంతా శుభం కలగాలని పూజలు నిర్వహించారు. మహిళలంతా కలిసి బోణాలను తలపై మోసుకొచ్చి అమ్మవారికి సమర్పించారు.

# యోగాకు విశేష స్పందన : కమిషనర్ నందన్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** అన్ని వయసుల వారికి యోగాను చేరువచేసి, మెరుగైన జీవన విధానాన్ని అలవాటు చేయడమే యోగాంధ్ర కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ ఓబులేసు నందన్ తెలిపారు. యోగాంధ్ర 2025 కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం పొదలకూరు రోడ్ లోని రామచంద్ర మిషన్, నెల్లూరు ఏసి సుబ్బారెడ్డి స్టేడియం, చిల్డ్రన్స్ పార్క్ వద్ద నిర్వహించిన సీనియర్ సిటిజన్స్ సామూహిక యోగా కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. అధిక సంఖ్యలో సీనియర్ సిటిజన్స్ పాల్గొని యోగాసనాలు వేశారు. రామచంద్ర మిషన్ ఆశ్రమంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ నందన్ హాజరై, సీనియర్ సిటిజన్స్ తో కలిసి యోగాసనాలు, ధ్యానం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ నందన్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయిలో నిర్వహిస్తున్న యోగాంధ్ర అవగాహన కార్యక్రమాలకు విశేష స్పందన లభిస్తుందన్నారు. జిల్లా వ్యాప్తంగా గ్రామ, వార్డుస్థాయిలో యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వయసుతో సంబంధం లేకుండా చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు కూడా యోగాను ఒక జీవన విధానం గా మార్చి మానసికంగా, శారీరకంగా మంచి ఫలితాలు అందించే యోగాను చేరువ చేయాలన్నదే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశంగా చెప్పారు. సీనియర్ సిటిజన్స్ అందరూ కూడా యోగా ప్రాధాన్యతను తమ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు వివరించి వారందరూ కూడా యోగా పట్ల ఆసక్తి కనబరిచేలా చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాప్రాధికారసంస్థ అధికారి యతిరాజ్, రామచంద్ర మిషన్ జోనల్ కోఆర్డినేటర్ గంగాధర్, యోగాగురువులు ప్రవీణ లత, శ్రీనివాస్, రామచంద్ర మిషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై ద్వేషపూరిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

## మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** అమరావతి రాజధాని ఆ ప్రాంత మహిళలపై ద్వేషపూరిత వ్యాఖ్యలు చేసినందుకు ఓ ఛానల్ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావు, పాత్రికేయుడు కృష్ణంరాజుపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు ఆధ్వర్యంలో మండల ప్రధాన కార్యదర్శి పోలిబోయిన శ్రీకాంత్ యాదవ్, గ్రామ కమిటీ అధ్యక్షులు పొద మాధవరావు, పి.మాధవరావు, మహిళా మణులు భాగ్యమ్మ శాంతికుమారిలు ఆదివారం వరికుంటపాడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు మాట్లాడుతూ.. శనివారం రోజున సాక్షి ఛానల్‌లో ఒక డిబేట్ నిర్వహించి అమరావతి రాజధాని దేవతల రాజధాని కాదు.. వేశ్యల రాజధాని అని జర్నలిస్ట్ కృష్ణంరాజు మాట్లాడడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. ఈ దేశంలో ఒక మహిళను దేవతలా పూజిస్తారని అటువంటివారిని వేశ్యలతో పోల్చడం దుర్మార్గమని అన్నారు. మహిళల పట్ల విచక్షణారహితంగా వ్యాఖ్యలు చేసిన కృష్ణంరాజుపై ఈ డిబేట్ నిర్వహించినటువంటి కొమ్మినేని శ్రీనివాసరావుపై ఈ డిబేట్ కార్యక్రమాన్ని టెలికాస్ట్ చేసినటువంటి ఛానల్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో చేసేంతవరకు మహిళల తరఫున పోరాటం చేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నల్ల గొర్ల వెంగళరావు, రవి, బాలచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అడవిపేరంటాలమ్మ

# బ్రహ్మోత్సవాలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని గన్నేపల్లి పంచాయతీలో వెలసి ఉన్న శ్రీఅడవిపేరంటాలమ్మ బ్రహ్మోత్సవాలు ఆదివారం గడ్డంవారిపల్లి గ్రామం నుంచి (నిలుపు) వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలుత మిట్టపల్లి గ్రామం నుంచి గొడుగుల ఉత్సవం మేళతాళాలు, బాణసంచా పేలుళ్ల నడుమ ప్రారంభమై గడ్డంవారిపల్లి రామాలయానికి చేరుకొంది. అక్కడ అమ్మవారికి నైవేద్యం చెల్లించి కొమ్ము, ఉప్పు వాయిద్యాలతో అమ్మవారిని ప్రత్యేక వాహనంలో ప్రతిష్టించి ఆలయం వద్దకు తరలించారు. వేదపండితులు అమ్మవారికి గణపతి పూజ, పుణ్యాహవచనం, అభిషేకాలు, విశేష అలంకరణలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమాలకు పంచాయతీతోపాటు పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని కాయాకర్పూరం అందజేసి మొక్కులు తీర్చుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# అనాధ బాలలకు అండగా నేనున్నాను..

▶ భరోసా కల్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి దంపతులు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గం అల్లూరు మండలం నార్త్ ఆములూరు గ్రామంలో ఉన్న స్కూలు నందు అనాధ పిల్లలను అక్కున చేర్చుకుని వారిని పెంచుతుంటారు. ఈ ఆశ్రమంలో అనాధలు ఎక్కువగా వీధి బాలలు, బిక్షాటన, తల్లి తండ్రి లేని పిల్లలు ఉంటారు. వీరిని ఈ ఆశ్రమంలో వారిని చక్కబరచి ఆహారాన్ని అందించి పాఠశాలకు పంపుచుంటారు. ఇలాంటి ఆశ్రమానికి కావలి మాజీ ఎమ్మెల్యే దంపతులు నిరంతరం అక్కడి అనాధ పిల్లలను పర్యవేక్షిస్తూ, వారికి కావలసిన సదుపాయాలు అవసరాలు తీరుస్తూ ఉండడం విశేషం.అలాగే ఈ మధ్యకాలంలో ఆధునిక వసతుల కోసం 10లక్షల రూపాయలు నగదును ఆ స్కూల్‌ని మేనేజ్మెంట్ చేస్తున్న యాజమాన్యానికి ఇవ్వడం జరిగింది. స్కూలు నిర్వహిస్తున్న నిర్వాహకులు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటివారు మాకు అండగా ఉన్నంతకాలం దేవుడు వాళ్ళని ఆశీర్వదిస్తూనే ఉంటారని తెలిపారు. ఇలాంటి తెలియని ఇంకా ఎన్నో గుప్త దానాలు ఈ కుటుంబం చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

## కాకాణి కుమార్తెని పరామర్శించిన వైసీపీ నేతలు

● ఎమ్మెల్సీ పర్వతరెడ్డి, అనిల్, రఘురామ్



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు డైకాస్ రోడ్డులో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కుమార్తె కాకాణి పూజితని ఎమ్మెల్సీ తలశిల రఘురామ్, మాజీ మంత్రి అనీల్ కుమార్ యాదవ్‌తో కలిసి ఆదివారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా తలశిల రఘురామ్ పూజితతో మాట్లాడి ధైర్యంగా ఉండాలని సూచించారు. కాకాణి ఎలాంటి తప్పు చేయ లేదని వారు న్యాయస్థానాల్లో తన నిర్దోషితత్వాన్ని నిరూపించుకొని ఈ కేసు నుంచి నిర్దోషిగా బయటకు వస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## షైనింగ్ స్టార్స్ ప్రతిభా అవార్డ్సుకు

# ఠాగూర్ పాఠశాల విద్యార్థులు



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పదవ తరగతి విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ ప్రతిభా అవార్డ్స్ 2025ను ప్రకటించడం జరిగింది. అందులో మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని ఠాగూర్ స్కూల్‌కు చెందిన ఎండి అఫ్నా, జె.మధులేఖ, ఎం.హానిప్రియలు ఎంపిక అవ్వడం జరిగింది. షైనింగ్ స్టార్స్ ప్రతిభా అవార్డులకు ఎంపికైన విద్యార్థులను ఠాగూర్ పాఠశాల యాజమాన్యం సిహెచ్ వెంకటరమణారెడ్డి, కే.దొరస్వామి రెడ్డిలు ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల తరుపున అభినందనలు తెలియజేశారు. అలాగే మండలంలో మొత్తం 7 మంది విద్యార్థులు షైనింగ్ స్టార్స్ ప్రతిభ అవార్డులకు ఎంపికయ్యారు. అందులో శ్రీకొలను పాఠశాలకు చెందిన మొరం లక్ష్మి హన్సిక, చేజర్ల వైష్ణవి, కావలి ఎడవల్లి హై స్కూల్‌కు చెందిన ముప్పూరి వర్షిత, గుడిపాడుకు చెందిన పాలకీర్తి ప్రత్యూష ఎంపికయ్యారు.

## కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు గ్రామంలోని వైఆర్ జూనియర్ కళాశాలలో ఎన్ఆర్ఐ శేగు సతీష్ దాతృత్వంతో జూన్ 6వ తేదీ నుండి నిర్వహిస్తున్న శంకర నేత్రాలయం, చెన్నై వారి ఉచిత కంటి వైద్య శిబిరమును సద్వినియోగం చేసుకోవాలని శిబిర ప్రధాన నిర్వాహకులు వైవి.రఘు రామిరెడ్డి కోరారు. గత మూడు రోజులుగా జరుగుతున్న ఈ శిబిరంలో 353 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 70 మంది కి కంటిలోని శుక్లాలను తొలగించే దానికి శస్త్ర చికిత్సలు అవసరమని డాక్టర్లు గుర్తించడం జరిగినది. వీరికి ఈనెల 10వ తేదీ నుండి చెన్నై నుండి వచ్చే శంకర నేత్రాలయం యొక్క ప్రముఖ డాక్టర్ల చేత నింజమూరులోని వైఆర్ జూనియర్ కళాశాలలో మొబైల్ వాహన థియేటర్లలో అధునాతన పరికరాలను ఉపయోగించి శస్త్ర చికిత్సలు చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా వైద్య శిబిరం ప్రధాన నిర్వాహకులు యల్లాల రఘురామిరెడ్డి మాట్లాడుతూ.. ఈనెల 13వ తేదీ వరకు అవసరమైన వారికి కంటి పరీక్షలు చేయటం జరుగుతుందని అదేవిధంగా 14వ తేదీ వరకు శస్త్ర చికిత్సలు చేస్తారని ఈ సదవకాశాన్ని ఉదయగిరి నియోజకవర్గంలోని ప్రజలందరూ కూడా సద్వినియోగం చేసుకోగలరనికోరారు.

# వసతులు కరువైన అధునాతన బస్టాండు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో అధునాథనంగా నిర్మించిన బస్టాండులో కనీసవసతులు కరువై ప్రయాణీకులు ఇబ్బంది పడుతున్నారు. గతంలో ఉన్న బస్టాండును తొలగించి రెండున్నర సంవత్సరాల క్రితం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి తన అన్న దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి పేరుతో ఏర్పాటు చేసిన ఎంజిఆర్ ఫౌండేషన్ ద్వారా దాదాపు 4కోట్ల రూపాయలకుపైగా వెచ్చించి అధునాతన బస్టాండును నిర్మించారు. ఈ బస్టాండుకు మున్సిపల్ నిధులు కూడా వెచ్చించారన్న విమర్శలు కూడా ఉండగా బస్టాండును అధునాతనంగా నిర్మించారే కానీ సౌకర్యవంతంగా నిర్మించలేదన్న విమర్శలు కూడా ఉన్నాయి. ఏదేమైనా గత ప్రభుత్వంలో మంత్రుల చేతులమీదుగా ఈ బస్టాండును ప్రారంభించారు. అయితే బస్టాండును మున్సిపాలిటికిగానీ, ఆర్టీసీకిగానీ స్వాధీనం చేయలేదంటున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈబస్టాండులో కనీసవసతులు కరువై ప్రయాణీకులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. కనీసం తాగునీటి సౌకర్యం కల్పించకపోగా పరిస్థితిని గమనించిన నిత్యాన్నదాత, శ్రీసాంబశివ చారిటబుల్‌ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి శీతల తాగునీటిని, మజ్జిగను నిరంతరాయంగా సరఫరాచేసేలా ఏర్పాటు చేశారు. వందలాదిమంది ప్రయాణీకులు నిత్యం ఇక్కడనుండి రాకపోకలు సాగిస్తూ బస్సులకోసం వేచి ఉంటుంటారు. ప్రయాణీకులు కూర్చునేందుకు కేవలం 32కుర్చీలు మాత్రమే ఏర్పాటు చేయగా వాటిలో కొన్ని దెబ్బతిన్నాయి. కనీసం బెంచీలు కూడా ఏర్పాటు చేయలేదు. దాంతో ప్రయాణీకులు అధికంగా నేలపైనే కూర్చొని వేచి ఉంటుంటారు. ప్రయాణీకుల సౌకర్యార్థం అంటూ



దుకాణాలకోసం అధికంగా గదులు నిర్మించగా కొన్నింటిని మాత్రమే ప్రారంబించగా మిగతావి తలుపులు వేయబడి దర్శనమిస్తున్నాయి. కాగా ప్రయాణీకుల సౌకర్యార్థం భోజన, ఫలహారాల సౌకర్యం కల్పించలేదు. బస్టాండులో ప్రయాణీకులకోసం ఒకవైపు మాత్రమే అవకాశం కల్పించగా ప్రయాణీకులు అధికంగా ఉన్న సమయంలో ఇరుకుగా ఉంటుంది. వర్షం సమయంలో గాలికి వర్షపునీరు కూడా లోపలికి వెదజల్లబడుతుంటాయి. ఈ బస్టాండులో ప్రయాణీకులకు ఎవరు వసతులు కల్పించాలనే విషయమై స్పష్టత లేకుండా ఉంది. మున్సిపాలిటీనా, ఆర్టీసీనా, నిర్మించిన ట్రస్టునా అని పలువురు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు పరిశీలించి ప్రయాణీకులకు తగిన కనీస వసతులు కల్పించాలని సర్వత్రా కోరుతున్నారు.

# ఆత్మకూరులో మండుతున్న ఎండలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో, ఈప్రాంతంలో ఎండలు నాలుగైతు రోజులుగా మండిపోతున్నాయి. వడగాడ్పులు తీవ్రమౌతున్నాయి. గత నెలలో ప్రతిరోజూ ఆత్మకూరులో 42నుండి 44డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతుండగా శుక్రవారంవారం 42డిగ్రీలుగా నమోదైంది. రుతుపవనాలు రాష్ట్రంలో ప్రవేశించినా ఆత్మకూరు ప్రాంతంలో మాత్రం ఎండలు తీవ్రంగా ఉన్నాయి. ఈ ఎండల తీవ్రతతో ఉదయం 10గంటల నుండే వీధులన్ని నిర్మానుష్యంగా ఉంటున్నాయి. అవసరమై రాకపోకలు సాగించేవారి పరిస్థితి అత్యంత ఇబ్బందికరంగా, ఆందోళనకరంగా ఉంటోంది. తరచూ విద్యుత్‌సరఫరాకు అంతరాయం కలుగుతుండడంతో ఉక్కపోతతో జనాలు అల్లాడుతున్నారు. చంటిబిడ్డలను ఏదేని హాస్పిటల్స్‌కు లేదా ఇతరత్రా తీసుకెళ్ళాలంటే తల్లిదండ్రులు తీవ్రంగా ఆందోళనకు

## రుతుపవనాలు ప్రవేశించినా తగ్గని సెగలు

గురవుతున్నారు. ఏప్రెల్‌మాసంలోనే ఇంతటి ఎండలు ఉండగా ఇక మేనెలలో ఎలాంటి పరిస్థితి ఉంటుందో అంటూ సర్వత్రా ఆందోళనకు గురవుతున్నారు. తీవ్రంగా కాస్తున్న ఎండలు, వీస్తున్న వడగాడ్పులు, అప్పడప్పుడూ ఉరుములు, పిడుగుల హెచ్చరికలతో జనాల జీవనంఅత్యంత ఆందోళనకరంగా ఉంటోంది. కాగా రాష్ట్ర విపత్తులనిర్వహణా సంస్థ మాత్రం ఉరుములు, పిడుగుల హెచ్చరికలసమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేస్తున్నారు. దాహార్తి తీర్చేందుకు అక్కడక్కడగా పలుసంస్థల వారు చలివేంద్రలను ఏర్పాటు చేస్తున్నారు. అవసరమైతే తప్ప ప్రజలు ఎండసమయాల్లో బయట తిరగరాదని, ఉపాధిహామీకూలీలు ఉదయం 10గంటలలోగానే పనులు పూర్తిచేసుకోవాలని అధికారులు కోరుతున్నారు. ఈ ఎండల తీవ్రత వలన వ్యాపారాలు కూడా కుటుంపడుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. గ్రామాలనుండి వచ్చే జనాలకోసం అక్కడక్కడా చలువపందిరిలు వేయాలని పలువురు కోరుతున్నారు. చలివేంద్రలను కూడా అడుగడునా ఏర్పాటు చేయాలని కూడా కోరుతున్నారు. వైద్య,ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎండతీవ్రత, వడగాడ్పుల సమయంలో అవసరమైన ప్రాథమిక చికిత్సలకు అందుబాటులో ఉండాలని కోరుతున్నారు.

## ఎంపీ వేమిరెడ్డిని ఆహ్వానించిన పద్మశాలి సంఘం నేతలు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** 2025 పదో తరగతిలో 500 మార్కులు పొందిన పద్మశాలి విద్యార్థుల ప్రతిభా పురస్కారాల కార్యక్రమం జూన్ 11 బుధవారం డీజీపీ కళ్యాణ మండపంలో జరుగును ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని కలిసి ఆహ్వాన పత్రిక అందజేసి కార్యక్రమానికి రావలసినదిగా ఆహ్వానించిన నెల్లూరు జిల్లా పద్మశాలి సంఘ ప్రతినిధులు పార్లమెంట్ సభ్యులు తప్పనిసరిగా కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులందరినీ ఆశీర్వాదాలు అందజేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘ ప్రతినిధులు ప్రతిభా పురస్కారాల కార్యక్రమ కన్వీనర్ బుధవరపు బాలాజీ, కో కన్వీనర్లు సోమ గోపాల్, జానపాటి రామసుబ్బయ్య, రామనాథం రాజశేఖర్, చింతలపూడి పెంచలయ్య, గుత్తికొండ వెంకయ్య, కుల బాంధవులు పాల్గొన్నారు.

## రేషన్ సరుకులను సక్రమంగా అందజేయాలి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** రేషన్ షాప్‌లలో పేదలకు అందచేసే నిత్యావసర సరుకులను సక్రమంగా అందచేయాలని తెలుగుదేశం 36వ డివిజన్ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ రసూల్ తెలిపారు. ఆదివారం 36వ డివిజనలోని సఖీల వారి వీధిలో గల రేషన్ షాప్ 52లో నిత్యావసర వస్తువుల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి సూచనలు, క్లస్టర్ ఇన్‌చార్జ్ షేక్ షంషుద్దీన్ సూచనలతో రేషన్ పంపిణీ కార్యక్రమం పర్యవేక్షణ చేయడం జరిగినదని చెప్పారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ తెలుగు యువత అధ్యక్షుడు నందిపాటి శ్యామ్ కుమార్, బూత్ కన్వీనర్లు తంజావూరు మల్లికార్జున, ఆరవ సురేఖ, బతల లక్ష్మి, షేఖ్ మునీర్, షేఖ్ అబ్దుల్ జబీర్, షేఖ్ సజీద్, కోబూత్ కన్వీనర్లు బసిశెట్టి రవి కుమార్, కయ్యూరు మనోహర్, పార్టీ నాయకులు హరి కుమార్, బసిశెట్టి సుజన్, తంజావూర్ వెంకటేశ్వర్లు, షేఖ్ జిలానీ, షేఖ్ ముజమిల్ బాషా, షేఖ్ చాంద్ బాషా, మల్లెబాకం శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## నిర్జల ఏకాదశి లేదా భీమ ఏకాదశి



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** పురాణాల ప్రకారం, భీముడు మినహా మిగతా పాండవులు సంవత్సరంలో వచ్చే అన్ని ఏకాదశిలను ఆచరిస్తూ ఉండేవారు. భీముడు ఆహారం లేకుండా జీవించలేడు. ఈ విషయంలో భీముడు ఎప్పుడూ దోషిగా ఉంటాడు. పరువు తీసేవాడు. మనలో కూడా చాలా మంది ఆకలిని నియంత్రించలేము. ఈ సమస్యను పరిష్కరించడానికి భీముడు వ్యాస మహర్షి వద్దకు వెళ్ళి, తన సమస్యను నిజాయితీగా వివరించాడు. ఇది విన్న వ్యాస మహర్షి ఒకసారి నీళ్ళు తాగకుండా ఉపవాసం చేయమని కోరాడు. ఈ విధమైన ఏకాదశి ఉపవాసం అందరికీ సమానమైన యోగ్యతను ఇస్తుంది. అందుకే ఈ ఏకాదశిని భీమ ఏకాదశి అని కూడా అంటారు. 'నిర్జల ఏకాదశి'ని విధి పూర్వకంగా చేసినవారు వైష్ణవపద:ను పొందుతారు. నిర్జల ఏకాదశి నాడు అన్నం, వస్త్రం, గోవు, జలం, మంచం, కమండలం, గొడుగు దానం చేయాళని వ్యాసుల వారు భీమసేనునికి చెప్పారు.

## అమ్మవారి ఆలయంలో ప్రదోష పూజ



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు దుర్గామిట్టలోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు ఆదివారం సాయంత్రం శ్రీ సుందరేశ్వర స్వామి దేవస్థానం నందు ప్రదోష పూజ, శ్రీ స్వామివారి అభిషేకం అత్యంత వైభవంగా జరిగింది. భక్తులు పాల్గొని పంచామృత తీర్థంను స్వీకరించారు. అనంతరం పల్లకి సేవ కార్యక్రమం ఘనంగా జరిగిందని సహాయ కమీషనరు, కార్యనిర్వహణాధికారి ఆద్వర్యంలో వేడుకగా నిర్వహించారని ఆలయ అధికారులు తెలిపారు.

## స్పైసీ రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్థానిక రైల్వే రోడ్డు నూతనంగా ఏర్పాటు చేసిన స్పైసీహబ్‌ను కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆదివారం ప్రారంభోత్సవాన్ని చేశారు. అనంతరం రెస్టారెంట్ కు హాజరైన ఎమ్మెల్యేను రెస్టారెంట్ యాజమాన్యం ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే కావ్య మాట్లాడుతూ.. నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని మాంస ప్రియులకు అందించాలని రెస్టారెంట్ యాజమాన్యానికి తెలిపారు. అలాగే శుభ్రత కలిగి ప్రజలకు మంచి సర్వీసును అందించాలని, వ్యాపారం దినాభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, రెస్టారెంట్ యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.

## మూలస్థానేశ్వరుని సన్నిధిలో ప్రదోషకాల అభిషేకం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు ములాపేటలో వేంచేసియున్న శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం త్రయోదశి పర్వదినం పురస్కరించుకొని ఆలయంలో శ్రీ మూలస్థానేశ్వర స్వామికి, స్వామికి అభిముఖంగా ఉన్న నందిస్వరునికి విశేషంగా అభిషేకములు నిర్వహించారు. ఈ వేడుకను చూడడానికి భక్తులు విశేషంగా తరలివచ్చారు. అనంతరం రాత్రి నంది మీద స్వామి అమ్మవార్ల పల్లకి సేవ జరిపారు. ఈ వేడుకలు ఆలయ కార్యనిర్వహణాధికారి, ఆలయ సిబ్బంది ఆద్వర్యం లో ఘనముగా నిర్వహించినారు.

# కళాకారులను నిర్లక్ష్యం చేయకుండా.. సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రంగస్థల, జానపద, పండిరిభజనల, తోలుబొమ్మలాటల, వీధిబాగవతంల కళాకారుల సంక్షేమాన్ని గత ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన తెలుగుదేశం ప్రభుత్వమైనా తగు చర్యలు తీసుకోవాలని ,ప్రత్యేకంగా సంక్షేమ కార్యక్రమాలు అమలుచేయాలని ఆత్మకూరు ప్రాంతంలోని కళాకారుల సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు. గత ప్రభుత్వం వద్ద ఎంతగా మొరపెట్టుకున్నా వృద్ధకళాకారులకు పెన్షన్లు, ఆర్టీసీ బస్సుల్లో రాయితీ, కళాకారులకు గుర్తింపుకార్డుల మంజూరు, దేవాలయాల్లో, ఆధ్యాత్మిక కేంద్రాల్లో ప్రదర్శనలకు అవకాశం ఇవ్వకపోగా రంగస్థల వృత్తికళాకారులకు బ్రతుకుదెరువుగా ఉన్న చింతామణి నాటక ప్రదర్శనను నిషేధించారని వారు ఆవేదనతో తెలిపారు. గతంలో 15సంవత్సరాల క్రితం నెల్లూరు జిల్లాలో 560మందికి మాత్రమే వృద్ధకళాకారుల పెన్షన్ మంజూరు చేశారని, అనంతరం ఎంతగా మొరపెట్టుకున్నా 60సంవత్సరాలు దాటిన అర్హులు వందలాదిమంది ఉన్నా వారికి పెన్షన్ మంజూరు చేయలేదన్నారు. చింతామణినాటక ప్రదర్శనపై విధించిన నిషేధం రద్దుచేయాలని అరిచిగీపెట్టినా గత ప్రభుత్వం ఏమాత్రం పట్టిచుకొనకుండా పెడచెవినపెట్టిందన్నారు. కళాకారులకు గుర్తింపుకార్డులంటూ దరఖాస్తున్న స్వీకరించిన గత ప్రభుత్వం కార్డులివ్వనేలేదన్నారు. వయసుమీరిన అర్హులైన కళాకారులకు పెన్షన్లు మంజూరుచేయాలన్నా జిల్లాపౌరసంబంధాలశాఖకు దరఖాస్తులు చేసే అవకాశం కూడా గత ప్రభుత్వం ఇవ్వలేదని వారు ఆవేదనతో తెలిపారు. గుర్తింపు కార్డులుంటే ఏదేని ప్రదర్శనలకు వెళ్ళే సమయంలో ఎవరూ అడ్డుకొనకుండా ఉంటుందని భావించినా ఆకార్డులు ఇవ్వలేదన్నారు. ప్రదర్శనలకోసం వివిద ప్రాంతాలకు ప్రయాణాలు చేయాల్సి ఉన్నందున ఆర్టీసీ బస్సుల్లో రాయితీ ఇవ్వాలని కూడా కోరినా పట్టించుకోలేదన్నారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా కళాకారుల వృత్తి ప్రాధాన్యతగా అర్హులందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని, అందరు కళాకారులకు గుర్తింపు కార్డులివ్వాలని, ఆర్టీసీ బస్సుల్లో రాయితీ ఇవ్వాలని, కళాప్రదర్శనలే వృత్తిగా నమ్ముకొని సరైన అవకాశాలు లేక ఇబ్బందిపడుతున్నందున కళాకారుల ప్రదర్శనలకు దేవాలయాలు, ధార్మిక సంస్థల్లో అవకాశం కల్పించాలని వారు నేటి ప్రభుత్వాన్ని కోరుతున్నారు. తామూ ప్రజలమేనని, ఓటర్లమేనని, తాము కూడా ప్రజాప్రతినిధులను ఎన్నుకున్నామని, అన్నివర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలుచేస్తున్న ప్రభుత్వం కళాకారులను కూడా ఆదుకోవాలని, తమ సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని వారంతా కోరుతున్నారు.

# పేద పిల్లలకు డిజిటల్ విద్యను అందించడమే నా డ్రీమ్ : మంత్రి నారాయణ

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నిరుపేదలు తమ బిడ్డలకు నాణ్యమైన విద్యను అందించే క్రమంలో వారు పడుతున్న ఇబ్బందులను దగ్గర్నుంచి చూశాను కాబట్టే.. ప్రతి స్టూడెంట్‌కి నాణ్యమైన విద్యను అందించాలని విఆర్ హైస్కూల్‌ని తీర్చిదిద్దుతున్నానని మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. పేద పిల్లల కోసం సిద్ధమవుతున్న విఆర్ హైస్కూల్ను చూసేందుకు ఆదివారం మంత్రితోపాటు పలువురు టిడిపి మహిళలు వచ్చారు. ప్లేగ్రౌండ్‌లో ఉన్న ఎక్విప్మెంట్స్‌ని చూసి ఆశ్చర్యము వ్యక్తం చేశారు. విఆర్ హైస్కూల్ రూపురేఖల్ని మంత్రి మార్చేశారు అంటూ అభినందనలు తెలిపారు. 150 ఏళ్ల చరిత్ర కలిగిన విఆర్ హైస్కూల్‌లో తన విద్యాభ్యాసం జరిగిందని అయన గుర్తు చేసుకున్నారు. ఎంతోమందిని ఉన్నత శిఖరాలకు చేర్చిన విఆర్ హైస్కూల్ను గత ప్రభుత్వం మూసేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే 90శాతం పనులు పూర్తయ్యాయని మరో వారం రోజుల్లో అన్ని పనులు పూర్తి చేస్తామన్నారు. కుమార్తె షరిణి ఈ బాధ్యతలు చూసుకుంటున్నారని ఆయన మీడియాకు తెలిపారు. చదువులతోపాటు క్రీడలు కూడా విద్యార్థులకు చాలా అవసరం అని అందుకే ప్లేగ్రౌండ్‌ని



కూడా సుందరంగా తీర్చిదిద్దామని వివరించారు. తన కుమార్తె షరిణి 20 నిరుపేద కుటుంబాలను దత్తత తీసుకుంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ కలెక్టర్ కార్తీక్, కార్పొరేషన్ కమీషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్, టీడీపీ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, నగర పార్టీ అధ్యక్షులు మామిడాల మధు, మాజీ జడ్పీటీసీ విజేతా రెడ్డి, డివిజన్ల ఇన్‌చార్జులు, టీడీపీ మహిళలు పాల్గొన్నారు.

# శ్రీ కోదండరామ స్వామిని దర్శించుకున్న ఎంపీ వేమిరెడ్డి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు పంచాయతీ పరిధిలోని జిబికెఆర్ ఎస్టీ కాలనీ లో కోదండరామ స్వామి కళ్యానోత్సవం సందర్భంగా నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి విచ్చేశారు. ఎంపీ విపిఆర్‌కి గ్రామస్తులు ప్రత్యేక స్వాగతం పలికారు. కోదండరామ స్వామికి ఎంపీ వేమిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విపిఆర్ ఫౌండేషన్ ద్వారా అందజేసిన ట్రై సైకిళ్లు ఉపయోగిస్తున్న వికలాంగులను పలకరించారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. వింజమూరు ఎస్టీ కాలనీకి తనకు ఎంత అనుబంధం ఉందని అన్నారు. కోదండరామ స్వామిని దర్శించుకోవడం ఎంత సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్య ఉన్న స్థానిక ఎమ్మెల్యే కాకర్ల సురేష్, ఎంపీగా నేను ఉన్నామని ఆయన గుర్తు చేశారు. నెల్లూరు జిల్లాలో ఇప్పటివరకు 170 వాటర్ ప్లాంట్‌లో విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని, వాటి మెయింటెనెన్స్ కూడా ఎన్టీఆర్ ఫౌండేషన్ చూస్తుందని తెలియజేశారు. అంతేకాకుండా వికలాంగులకు ట్రై సైకిల్లు కూడా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జడ్పీ మాజీ చైర్మన్ చంచల బాబు, సొసైటీ మాజీ చైర్మన్ జూపల్లి రాజారావు, గూడా నర్సారెడ్డి, అంకినపల్లి ఓబుల్ రెడ్డి, గణపం సుదర్శన్ రెడ్డి,డాక్టర్ మసీలామణి చేబ్రోలు వసంతరావు యాకసిరిభవాని, వాణి జూపల్లి వెంకటేశ్వర్లు భోజనపు ఆనంద్ కొప్పర్తి రమణయ్య గువ్వల కృష్ణారెడ్డి దేగ మధు యాదవ్ తిరుపతి ఆచారి ఎమ్మెస్ నాయుడు గోసు మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రం జడ్పీ హైస్కూల్ నందు పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం జరిగింది. 1987–88 విద్యా సంవత్సరం పదో తరగతికి చెందిన ముత్తుకూరు ఈదురు ఈశ్వరమ్మ జడ్పీ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమ్మేళనంలో అప్పటి గురువులు మస్తానయ్య, సారాభాయ్, చంద్రమౌళిలకు సాలువాలుకప్పి ఘనంగా సన్మానించి పాదాభివందనం చేసి ఆశీస్సులు పొంది సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఆర్గనైజర్లుగా కరణాల హరిబాబు, సురేష్ రెడ్డి, మస్తాన్, శ్రీధర్ రెడ్డి, ఫయాజ్, దినేష్ వ్యవహరించినారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెడ్ మాస్టర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# హెల్మెట్ తప్పనిసరి : మాలకొండ రెడ్డి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** సమాజంలో ద్విచక్ర వాహన చోదకులుహెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తద్వారా రక్షణ పొందాలని లోక్ అదాలత సభ్యులు ఎం.మాలకొండరెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికారిక సంస్థ ఆదేశాల మేరకు మోటారు వాహనాల చట్టం హెల్మెట్ దారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న సందర్భంగా మాలకొండరెడ్డి మాట్లాడుతూ.. హెల్మెట్లు ద్విచక్ర వాహన చుధకులు వాడకుండా వాహనాలు నడిపితే వారికి అపరాధ రుసుము కూడా వేస్తారు. కాబట్టి ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకుని ద్విచక్ర వాహన చోదకులు ఈ చట్టాన్ని గౌరవించి హెల్మెట్ ధారణతప్పనిసరిగా వినియోగించి తాను రక్షణ పొంది కుటుంబానికి అండగా ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రయాణంలో ప్రమాదాలు నుండి రక్షణ పొందాలంటే తప్పనిసరిగా హెల్మెట్ దారణ కచ్చితంగా అమలు జరపాలని ద్విచక్ర వాహన చోదకులకు అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

## ప్లైవుడ్ షాప్ ప్రారంభోత్సవానికి హాజరైన ఆర్యవైశ్యులు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోని గాయత్రీ నగర్‌లో నూతనంగా ప్రారంభించబడిన శ్రీనివాస ప్లై వుడ్ షాప్ పింక్ వాళ్ళను ఆదివారం ప్రారంభోత్సవం జరిగినది. ఈ కార్యక్రమంలో 30 వ వార్డు నాయకులు మునగ మురళి, నటుకుల సురేష్, జీఎస్టీ శ్రీధర్, ఐ.పవన్ కుమార్, సారధి, గుర్రం సురేష్ పాల్గొని షాపు దినదినాభివృద్ధి చెందాలని ఆశీర్వదించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నాణ్యమైన వస్తువులు విక్రయించాలని ప్రజలకు, కస్టమర్లకు సకాలంలో మంచి సేవలు అందించేందుకు యాజమాన్యం ముందుండాలని తెలిపారు.

## పల్లెల్లో సమస్యలకు పరిష్కారం : రాజగోపాల్ రెడ్డి



**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** సర్వేపల్లి నియోజకవర్గంలో ఎన్నికలు ముగిసి సంవత్సరం కావడంతో ఆయా మండలాల లోని గ్రామాలలో ప్రధాన ప్రజా సమస్యలు తెలుసుకొని పరిష్కరించడంలో భాగంగా సర్వేపల్లి నియోజకవర్గ టిడిపి సమన్వయ నేత సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శృతి దంపతులు పర్యటనలు చేస్తున్నారు. ఇందులో భాగంగా తొలిసారి ఈశాన్య భాగంలో ఉన్న వెంకన్నపాలెం గిరిజన కాలనీ హరిజనవాడ ప్రాంతాలలో పర్యటించి సమస్యలను తెలుసుకుంటున్నారు. ముందుగా శివాలయంలో పూజలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ వెంకన్నపాలెం గిరిజన కాలనీలో గృహ నిర్మాణాలు నాసిరకంగా ఉన్నాయని వాటి స్థానంలో కొత్తవి నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు అదే విధంగా రేషన్ కార్డుల మార్పులు చేర్పులు చేసేందుకు స్థానిక నేతల సహకారంతో కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి బొమ్మి సురేంద్ర టిడిపి నేతలు ఎస్ సురేష్ రెడ్డి కోడూరు శ్రీనివాసులరెడ్డి రావూరు సుధీర్ రెడ్డి స్థానిక నేతలు చింతా సీతారామయ్య చింతా సుమన్ రామకృష్ణ వెంకటేశ్వర్లు టిడిపి నేతలు కొనతం రఘు బాబు మధుసూదన్ గౌడ్, మాగుంట రమణారెడ్డి శ్రీ కుమార్ రెడ్డి చావా కోటయ్య నాయుడు చుక్కపల్లి మల్లికార్జున్ నాయుడు గుడ్లూరు వెంకయ్య నాయుడు ఇతర టిడిపి నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కావలి మున్సిపాలిటీ గెలిచి చంద్రబాబుకు గిఫ్ట్‌గా ఇద్దాం



- నా జీవితం తెలుగుదేశం పార్టీకి అంకితం
- కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి పూర్తి చేసుకున్న సందర్భంగా కావలి పట్టణంలోని మన్నెం గోపాల కృష్ణారెడ్డి కళ్యాణ మండపంలో ఆదివారం టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలతో ఆయన ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్ర పాటలకు పాలాభిషేకం చేశారు. ఏడాది పూర్తయిన సందర్భంగా ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. ఒక పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు సొంతంగా కావలిలో మున్సిపాలిటీని తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకోలేదని తెలిపారు. 2024 ఎన్నికల్లో కావలి పట్టణంలో తెలుగుదేశం పార్టీకి భారీ మెజారిటీ రావడం జరిగిందని, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తల కృషి ఎనలేనిదని తెలిపారు. ఇదేవిధంగా రానున్న ఎన్నికల్లో కష్టపడి పనిచేసి మునిసిపాలిటీని కైవసం చేసుకుందామని తెలిపారు. కావలి పట్టణంలోని ప్రతి సమస్యను పరిష్కరించడానికి ఇంటింటికి ఎమ్మెల్యే కార్యక్రమం చేపట్టడం జరిగిందని, ప్రతి సమస్యను పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రతి కార్యక్రమంలో బిజెపి, జనసేన నాయకులను కలుపుకొని పోదామని, వారికి ప్రాధాన్యత ఇద్దామని తెలిపారు. కావలి పై చంద్రబాబుకు ప్రత్యేకమైన ప్రేమ ఉన్నదని, అందుకే అత్యధిక నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. 75 ఏళ్ల వయసులో దేశం కోసం మోడీ, రాష్ట్రం కోసం చంద్రబాబు చేస్తున్న కృషి ఎనలేనిదని తెలిపారు. నాకు టికెట్ ఇచ్చి ఎమ్మెల్యేని చేసిన చంద్రబాబు రుణం తీర్చుకోలేనిదని, నా జీవితం తెలుగుదేశం పార్టీకి అంకితం అని తెలిపారు. పార్టీని బలోపేతం చేసుకుంటూ లోకేష్‌ను ముఖ్యమంత్రిగా చేసుకొని ఋణం తీర్చుకుంటానని తెలిపారు. 2024 ఎన్నికల్లో నా గెలుపు కోసం కష్టపడిన ఏ ఒక్కరిని వదులుకోనని తెలిపారు. నేను కష్టాల్లో ఉన్న సమయంలో చిన్న సహాయం చేస్తేనే మర్చిపోలేనని అలాంటిది రెండు నెలల పాటు నా ఎన్నికల కోసం కష్టపడిన నాయకులను కార్యకర్తలను ఎలా మర్చిపోగలనని అన్నారు. ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని, ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రజా సమస్యల పరిష్కారంలో ఉంటామని, రాత్రి 7 గంటలు తరువాత నాయకులు, కార్యకర్తలు తమ సమస్యలను స్వయంగా తెలుపుకోవచ్చని తెలిపారు. రోజుకు 18 గంటల పాటు పనిచేస్తూ ఉన్నానని, మీ ప్రోత్సాహం కూడా అవసరమని తెలిపారు. వ్యాపారాలను సైతం పక్కన పెట్టి ప్రజాసేవ చేస్తున్నానని, నన్ను నమ్ముకున్న ప్రజల కోసం కోసం నిరంతరం అందుబాటులో ఉంటున్నానని తెలిపారు. ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని, విధ్వంసం నుండి అభివృద్ధి వైపుకు రాష్ట్రాన్ని తీసుకువస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి సహకారంతో కావలి అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తానని తెలిపారు. దగదర్తి నుండి కొంతమంది నాయకులు, కావలి నుండి కొంతమంది నాయకులు త్వరలో తెలుగుదేశం పార్టీలో చేరబోతున్నారని, పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు త్వరలోనే వారిని పార్టీలో చేర్చుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ టీడీపీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, పోతుగంటి అలేఖ్య, కండ్లగుంట మధుబాబు నాయుడు, బోగోలు మండల టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, కావలి రూరల్ మండల టిడిపి అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, అల్లూరు మండల టిడిపి అధ్యక్షులు బండి శ్రీనివాసులు రెడ్డి, పలగాటి శ్రీనివాసులు రెడ్డి, జనసేన కావలి పట్టణ అధ్యక్షులు పొబ్బ సాయి విటల్, సిద్దు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్ కుమార్ యాదవ్, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# ఆత్మకూరును ఆదర్శంగా, అందంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- పరిశ్రమల ఏర్పాటుకు కృషి
- బీసీ గురుకుల కళాశాల మంజూరు
- ప్రజలకు ప్రతిరోజూత్రాగునీరు : మంత్రి ఆనం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రభాగాన నిలపడం, ఆత్మకూరు మున్సిపాలిటీని అందంగా, ఆదర్శంగా తీర్చిదిద్ది గతవైభవం తేవడమే ప్రధాన లక్ష్యమని, అందుకుగాను ఇప్పటికే కోట్లాదిరూపాయల నిధులు మంజూరు చేయించామని స్తానిక శాసనసభ్యులు, రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. గతంలో తాను ఇక్కడ ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా ఉన్న సమయంలో మంజూరుచేయించిన పలు భవనాలు నిర్మాణాలు పూర్తికాలేదని, ఆత్మకూరు మున్సిపాలిటీకి బృహత్తర త్రాగునీటి పధకంకు దాదాపు 100కోట్ల రూపాయలు మంజూరు చేయించగా ప్రతిరోజూ ప్రజలకు త్రాగునీరిచ్చే పరిస్థితి లేకుండా, ఆత్మకూరు అభివృద్ధికి నోచుకొనకుండా, కనీససమస్యలు పరిష్కారం కాకుండా, భవనాలు నిర్మాణాలు పూర్తికాకుండా, తాను సాధించిన కూరగాయల మార్కెట్, చేపలమార్కెట్, షాపింగ్ కాంప్లెక్స్ తదితరాలు సక్రమంగా వినియోగంలో లేకుండా 12 ఏళ్ళు గడిచిపోవడం బాధాకరమన్నారు. అందుకే తాను ఈదపా ఎమ్మెల్యేగా విజయం సాధించి మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన రెండునెలలులోపే అన్నింటిపై ప్రత్యేక దృష్టి సారించానని ఆనం పేర్కొన్నారు. గతంలో ఆత్మకూరును మున్సిపాలిటీగా చేసింది, భవనాలు మంజూరు చేయించింది తానేనని, మళ్లీ ఇక్కడే తాను మంత్రిగా రావడం మంచి అనూభూతిగా, ఆనందంగా ఉందని రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. మున్సిపాలిటీలో అందరికి రెండురోజులకొకదపానే త్రాగునీరు అందుతుండడంతో ప్రత్యేకంగా పరిశీలించి అధికారులతో చర్చించి, సర్వే చేయించి ప్రతి రోజూ అందరికీ త్రాగునీరు అందేలా బృహత్తర త్రాగునీటి పధకాన్ని మరింతగా విస్తరింపజేసేలా 9.4కోట్ల రూపాయలు నిధులు కేంద్రపధకం ద్వారా మంజూరు చేయించానని, ఒకనెలలో టెండర్ల ప్రక్రియపూర్తిచేసి మరో 3నెలల్లో పనులు పూర్తిచేయించి అందరికీ సమృద్ధిగా ప్రతిరోజూ త్రాగునీరందేలా చూస్తానని ఆనం వెల్లడించారు. పనులు నిలిచిపోయిన తహాశిల్దారు కార్యాలయం భవనం, ఆర్అండ్‌బి అతిధి గృహం భవనాలను సత్వరమే పూర్తిచేయించేలా కలెక్టర్‌తో చర్చించి నిధులు మంజూరు చేయించానని మంత్రి వెల్లడించారు. గతంలో తాను మార్కెట్లు, వివిద విద్యాలయాలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు మంజూరుచేయించగా మున్సిపాలకులు నిర్లక్ష్యంగా సద్వినియోగం కాలేదన్నారు. తరచూ మున్సిపాలకులు వాటిని పరిశీలించాలని, పర్యవేక్షించాలని ఆయన సూచించారు. తాను ప్రత్యేకంగా మున్సిపాలిటీపై దృష్టి సారించానని, ప్రత్యేక కళ సంతరింపజేస్తానని, అంచెలంచెలుగా ప్రాధాన్యతా క్రమంలో అన్నీ వసతులు సమకూరుస్తానని, మున్సిపాలిటీలో డ్రైనేజి పూడికలుతీయడం, మురుగునీటిని శుద్ధి చేయడానికి దాదాపు 6కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించానని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మనజిల్లాకు చెందిన మున్సిపల్ శాఖామంత్రి పొంగూరు నారాయణల సహకారంతోనే నిధులు మంజూరు చేయించానని, ఇంకా మంజూరు చేయిస్తానని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ఇప్పటికే రెండుదపాలు ఆత్మకూరుకు తీసుకొచ్చానని, ఆయన రాకతో సోమశిల ప్రాజెక్టు ఆఫ్రాన్‌పనులు, సోమశిల హైలెవల్‌కెనాల్ పనులు ప్రారంభమయ్యాయని, నారంపేట వద్ద ఎంఎస్ఎంఇ పార్కును ప్రారంబించామని, అక్కడ పరిశ్రమల ఏర్పాటుకు కృషిచేస్తున్నామని, ,ఇంకా మరిన్ని నిధుల మంజూరుకు యత్నిస్తానని, ఆత్మకూరు మున్సిపాలిటీ, నియోజకవర్గ అభివృద్ధికి అవకాశం ఉన్నమేరకు తాస్కారం లేకుండా అధికంగా నిధులు సాధిస్తానని, నెల్లూరు–ముంబాయి జాతీయ రహదారిపై నెల్లూరుపాళెంనుండి ఆత్మకూరుపట్టణం వరకు రోడ్డు విస్తరణకు చర్యలు తీసుకుంటామని, బైపాస్‌రోడ్డును విస్తరించి డివైడర్లు, వాకింగ్‌ట్రాక్‌లు, సెంట్రల్‌లైటింగ్ ఏర్పాటు చేయిస్తానని రామనారాయణరెడ్డి ప్రకటించారు. ఆత్మకూరుకు నూతనంగా ఒక బిసి బాలికల గురుకుల పాఠశాలను, జూనియర్ కాలేజిని మంజూరు చేయించానని, జాప్యం జరిగితే తరలివెళుతుందన్న కారణంగా ఈ విద్యాసంవత్సరమే ప్రారంభించామని, అందుకు తాత్కాలిక భవనాలను పరిశీలించి నిర్ధారించామని, 160మంది బిసి బాలికలకు విద్యావకాశం లభిస్తుందని, బాలికావిద్యను ప్రోత్సహించాలని గతంలోనే తాను ఆత్మకూరులో ఎస్‌సి బాలికల గురుకుల పాఠశాల ప్రారంభింపజేశానని, తాజాగా బిసిబాలికల గురుకుల పాఠశాల మంజూరు చేయించానని, ఇక్కడ విక్రమసింహపురి యూనివర్సిటి ఆధ్వర్యంలో ఇంజనీరింగ్‌కాలేజి మంజూరుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నుండి హామీ పొందామని రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు పట్టణసుందరీకరణకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ అనేక సర్వేలు చేయించి ప్రతిపాదనలు సిద్ధం చేయించానని, నిధులు మంజూరు చేయించనున్నానని ఆనం పేర్కొన్నారు. స్తానిక ఆర్టీసీ బస్టాండునుండి సోమశిలరోడ్డు సెంటర్ వరకు ఆగిన రోడ్డు విస్తరణ చట్టబద్దంగా జరిగేలా చర్యలు తీసుకుంటామని కూడా ఆనం పేర్కొన్నారు. గతంలో తాను సాధించిన అభివృద్ధేతప్ప పదేళ్ళలో ఎలాంటి పురోగతి లేదని ఆయన పేర్కొంటూ ఆత్మకూరుకు గత వైభవం తీసుకొస్తానని వెల్లడించారు. సోమశిల ప్రాజెక్టు ప్రాధాన్యత, అక్కడి పనుల దృష్ట్యా రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు, పురపాలకశాఖామంత్రి పొంగూరు నారాయణలను తీసుకొచ్చి చూపానని, తగు హామీలు పొందామని, పనులు కూడా ప్రారంభమయ్యాయని రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధి, ప్రజాసంక్షేమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు సమిష్టిగా సహకారమందించాలని ఆనం కోరారు.

## అమ్మవారికి బంగారు కాసులపేరు మాల బహుకరణ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని అడవిపేరంటాలమ్మ బ్రహ్మోత్సవాల సందర్భంగా పంచాయ తీలోని అన్ని గ్రామాల ప్రజలు 176 గ్రాముల బంగారు కాసులపేరు మాల బహుకరణ చేశారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు మేళతాళాల నడుమ కాసులపేరు, కాసులను ఆలయానికి చేర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ అమ్మవారికి అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్య క్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

విజయం వరించిందని విర్రవీగకు.. ఓటమి ఎదురైందని నిరాశ చెందకు.. విజయమే అంతం కాదు.. ఓటమి తుది మెట్టు కాదు..
- స్వామి వివేకానంద